## పంట పొలాలపై గజరాజుల బీభత్సం

### : 3 లక్షల ఆస్థి నష్టం



గంగవరం, జనవరి 26, ప్రభాతవార్త : పంట పొలాలపై గజరాజుల బీభత్సం సృష్టించి సుమారు రూ. 3 లక్షల విలువైన పంటలను ధ్వంసం చేసిన సంఘటన గరువారం వెకువ జామున జరిగింది. బాధిత రైతుల కథనం మేరకు వివరాలిలా..మండలంలోని కల్లుపల్లె గ్రామానికి చెందిన రాజారెడ్డి,రమేష్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి,రామచంద్రారెడ్డి,కుమార్‌స్వామిరెడ్డి అనే రైతులకు చెందిన టమాటా,మామిడి, కర్బూజ,బీరకాయ, పంటలను ధ్వంసం చేశాయి.అప్పులు చేసి ఆరుకాలం కష్టించి పండించిన పంటలను ఏనుగుల ధ్వంసం చేయడంతో ఆర్థికంగా చితికిపోతున్నామన్నారు.ఏ పంటలు వేసిన ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయని,వ్యవసాయం చేయాలంటేనే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఏనుగుల దాడులను అరికట్టి రైతులను ఆదుకోవాలన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## డిఆర్‌డిఏ శకటానికి మొదటి బహుమతి



చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించి ప్రదర్శనకు ఉంచిన శకటంకు ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రదర్శనలో అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, దేవాదాయ ధర్మాదాయ, సివిల్ సప్లై, గృహనిర్మాణ సంస్థ, విద్యుత్, పురపాలక, మహిళా శిశుసంక్షేమ శాఖలు శకటాలు ప్రదర్శించాయి.

# ఘనంగా గణతంత్ర వేడుకలు





గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పి , తిరుమలలో ప్రసంగిస్తున్న టిటిడి ఇఓ ధర్మారెడ్డి

తిరుపతి క్రైం, జనవరి 26, ప్రభాతవార్త తిరుపతి జిల్లా పోలీస్ పెరడ్ మైదానంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు. జాతీయ పతాకం ఎగరవేసి వందనం చేసారు. వేడుకల్లో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులకు ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర శుద్ధికి భారతదేశంగా ప్రజాస్వామ్యం లౌకిక గణతంత్ర దేశంగా ఆవిర్భవించడానికి కృషి చేసిన ఎందరో త్యాగదనులకు నమస్సుమాంజలి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకి అనుగుణంగా జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో నీతి నిజాయితీతో అన్ని రంగాల్లో అగ్రమ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. ఎస్పి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. సిబ్బంది వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోరి పోలీస్ వెల్ఫేర్ విధుల నుండి 18లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖ భద్రత స్కీం వ్యక్తిగత రుణం కింద 14 మందికి నాలుగు కోట్ల రూపాయలు మంచి చేసిన్నట్లు సిబ్బంది పిల్లల భవిష్యత్తుకు చదవు నిమిత్తం ఇప్పించడం జరిగిందన్నారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు వివిధ శాఖలకు సంబంధించిన సేకటాలు దిశా పోలీస్ వాహనాలు డాగ్ స్క్వాడ్ విన్యాసాలుతో పాటు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అన్ని ప్రభుత్వ శాఖల అధికార సిబ్బందికి కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఎస్పి పరమేశ్వర్ రెడ్డి పథకాలు అందజేసారు. జెసి బాలాజీ, అదనపు ఎస్పిలు వెంకటరావు, కులశేఖర్, విమలకుమారి, లక్ష్మినారాయణ రెడ్డి, డిఎస్పిలు సురేందర్ రెడ్డి, నరసప్ప రామరాజు, నందకిషోర్ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న పోలీస్ పిఆర్‌ఓ చంద్ర, సిఐ సురేంద్రరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ ఆర్‌ఐ జ్యోతిశ్వర్‌రెడ్డి



### ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి: టిటిడిలో శ్రీవారి చెంత అటు భక్తులకు ఇటు అధికారులకు ఉత్తమ సేవలందించిన పలువురుకి ప్రశంసాపత్రాలను టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రదానంచేశారు. ఇఓ డ్రైవర్‌లు పి.సుధాకర్‌రెడ్డి, పి.వెంకటాద్రినాయుడు, ఆలయంలో డోలు విద్వాన్ పి.విజయ కుమార్‌లను ఇఓ అభినందించారు.

# అందరి స్ఫూర్తితో ముందడుగు

- హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు 83 శాతం పూర్తి
- అందరి సహకారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు
- గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం 'ఫ్యామిలీ డాక్టర్'కు శ్రీకారం
- గ్రామ స్థాయిలోనే భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం
- 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ హరినారాయణన్









ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవా పత్రం అందుకున్న జెడ్పీ సిఇఓ

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది నాయకులు చేసిన త్యాగాలు మనందరు స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. చిత్తూరు పోలీసు శిక్షణా మైదానంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ హరినారాయణన్ జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అంతకు ముందు కలెక్టర్ హరినారాయణన్ పోలీసుల నుండి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా జడ్జి బీమారావు, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

**607 మందికి సేవా పత్రాలు**

పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరచిన 607 మంది అధికారులు, సిబ్బందికి కలెక్టర్ హరినారాయణన్ ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు. జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, సంక్షేమ శాఖలు, రవాణా శాఖ, ట్రెజరీ, పట్టు పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్థకశాఖ, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ప్రణాళిక శాఖ, పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖ, మున్సిపల్ శాఖ, భూగర్భ గనులశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మార్కెటింగ్ శాఖ, కార్మిక శాఖ, పరిశ్రమల శాఖ, ఇరిగేషన్ శాఖ, హౌసింగ్, అటవీశాఖ, ఉద్యానశాఖ, ఫిషరీస్, ట్రాన్స్‌కో, ఫైర్, విద్యాశాఖ, డ్వామా, సహకార శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, సివిల్ సప్లైస్, ఆరోగ్యశ్రీ తదితర శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రసంశాపత్రాలు అందజేశారు.

### ఉత్తమ సేవకు జిల్లా అధికారులకు పురస్కారం

చిత్తూరు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన పలువురు జిల్లా అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలు వేదికగా ఉత్తమ పురస్కారాలను అందజేశారు. జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో గురువారం కలెక్టర్ హరినారాయణన్ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి టి.లక్ష్మి, నగరి ఆర్డీఓ ఎస్.సుజన, చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, ఐసిడిఎస్ పిడి నాగశైలజ, జిల్లా ఉద్యాన అధికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగజ్యోతి, జిల్లా ప్రణాళిక అధికారి ఎస్.ఉమాదేవి, సెరికల్చర్ జెడి శోభారాణిలకు కలెక్టర్ ప్రసంశాపత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి భీమారావు, ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్, ఎంపీ రెడ్డప్ప, మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్, డిఆర్‌ఓ రాజశేఖర్, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో బాహాబాహీ

### -కానిస్టేబుల్‌పై ఆర్జితం ఇన్స్‌పెక్టర్ దాడి

*తిరుచానూరు,జనవరి 26 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఓ కానిస్టేబుల్,ఓ ఆలయ ఆర్జితం ఇన్స్‌పెక్టర్‌ల నడుమ బాహాబాహీ జరిగిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.అమ్మవారి కళ్యాణోత్సవం ముగిసిన తరువాత ప్రోటోకాల్ విధులు నిర్వహించే స్థానిక కానిస్టేబుల్ శేషాద్రి ఆశీర్వాదం కోసం మండపంలోకి వెళ్లగా,సిబ్బంది అడ్డుకున్నట్లు తెలిసింది.ఆ సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయం ఆర్జిత ఇన్స్‌పెక్టర్ దామోదరం కానిస్టేబుల్‌ను లోనికి రాకూడదంటూ అడ్డుకోవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ క్రమంలో ఆలయ ఇన్స్‌పెక్టర్ దామోదరం విచక్షణ కోల్పోయి తన చేతిలోని వాకీటాకీతో కానిస్టేబుల్‌పై దాడి చేయడంతో అతని కంటి వద్ద రక్త గాయాలయ్యాయి.వెంటనే కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ చేరుకుని జరిగిన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియచేయడంతో దాడి చేసిన దృశ్యాలు సిసి కెమెరాల్లో కూడా రికార్డు అయినట్లు అధికారులు గుర్తించారు.అయితే పోలీసు ఉన్నతాధికారులు,టిటిడి ఉన్నతాధికారులు సంఘటనకు సంబంధించిన సిసి ఫుటేజీని తెప్పించుకుని పరిశీలించి వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.*

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి పెద్దిరెడ్డి

కల్లూరు, జనవరి 26 ప్రభాతవార్త



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పులిచర్ల మండలం దిగువపోకలవారిపల్లి, 102రామిరెడ్డిగారిపల్లి, ఎర్రపాపిరెడ్డిగారిపల్లి, పులిచర్ల, రెడ్డివారిపల్లి, కమ్మపల్లి, దేవళంపేట, పాళెం పంచాయతీ గ్రామాల్లో ఆయన రెండవ రోజు పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీల్లో సచివాలయాలు, ఆర్‌బికేలు, ఇల్‌నెస్‌సెంటర్లు, ఆర్‌ఓఆర్ వాటర్‌ప్లాంట్లను ప్రారంభించారు. గ్రామాల్లో మంత్రికి ఘనస్వాగతం లభించింది. సమస్యలను అక్కడిక్కడే అధికారుల ద్వారా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సంభ్యుడు పోకల అశోక్‌కుమార్, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి, ఎంపిపి సురేంద్రనాథ్‌రెడ్డి, తడకర జయచంద్రారెడ్డి, స్వాతిబాలకృష్ణమరాజు, నాగిరెడ్డి, దమోధర్‌రెడ్డి, చంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, విరూపాక్ష జయచంద్రారెడ్డి, రెడ్డీశ్వర్‌రెడ్డి, పృధ్వీరెడ్డి, రవీంద్రనాథరెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రభాకర్, రాణి, కేశవులురెడ్డి, రవీంద్రారెడ్డి, హేమసుందర్‌రెడ్డి, నరసింహులు, బారేషావల్లీ, కాలేషా, ఆదిల్, రాజమూర్తి, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## పుంగనూరు నుంచి పోటీచేస్తా.. -రామచంద్రయాదవ్

పుంగనూరు,జనవరి 26 ప్రభాతవార్త :



తాను ముమ్మాటికీ పుంగనూరు నుంచినే పోటీచేస్తానని,రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని పారిశ్రామికవేత్త,గత అసెంబ్లీఎన్నికల అభ్యర్థి రామచంద్రయాదవ్ స్పష్టంచేశారు. ఈమేరకు ఆయన గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తాను ఈనియోజకవర్గంలో పేదలు, యువకుల ఉన్నతికోసం చేసిన ప్రయత్నాలన్నింటినీ మంత్రి పెద్దిరెడ్డి అడ్డుకున్నారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి తాను కుప్పంలో చంద్రబాబునాయుడుపై పోటీచేస్తానని చెప్పడం వద్దని, ఆయన పుంగనూరులో పోటీచేస్తేనే తాను ప్రత్యర్థిగా ఉంటానన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమీలేదని,తాను నియోజకవర్గంలో అభివృద్ధికోసం ప్రజల తరఫున పోటీచేస్తానన్నారు.

## సాంప్రదాయ దుస్తుల్లో వెంకన్న దర్శనమ్!

### -పార్టీ నేతలు, కార్యకర్తల సందోహం మధ్య జోష్‌తో లోకేష్

తిరుమల/తిరుపతి,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:



యువగళం పాదయాత్ర ప్రారంభానికి ముందు టిడిపి జాతీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ ఆలయ మర్యాదలు పాటిస్తూ, సాంప్రదాయ దుస్తులు పట్టుపంచె, తెల్లని చొక్కాధరించి గురువారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయంలోనికి చేరుకున్నారు. ఇక్కడ పార్టీ నాయకులు, టిటిడి అధికారుల స్వాగతం నడుమ మహద్వారం మీదుగా ఆనందనిలయంలోనికి చేరుకుని తిరుమలేశుని ఆశీస్సులందుకున్నారు. ఆలయంలోపల నుంచి వెలుపలకు వచ్చిన లోకేష్‌ను పలువురు టిడిపి నాయకులు, అభిమానులు ఆప్యాయంగా పలకరించి పుష్పగుచ్చాలతో, దుశ్శాలువలతో సన్మానించారు.

**-నేతల, అభిమానుల సందోహం:**

శ్రీవారి దర్శనానంతరం విశ్రాంతి గృహం చేరుకున్న నారాలోకేష్ నేతలు, అభిమానుల సందోహం మధ్య జోష్‌తో కనిపించారు. తిరుమలలో లోకేశ్‌కు రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. లోకేష్ వెంట టిడిపి నాయకులు, స్థానిక నాయకులు ఉన్నారు. తిరుమల నుంచి కుప్పంకు వెళ్ళేందుకు అలిపిరివద్దకు చేరుకున్న లోకేష్‌కు పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. పలువురు తెలుగుమహిళలు ఎర్రనీళ్ళు దిష్టితీశారు.

## కుప్పం నారా లోకేష్‌కు అపూర్వస్వాగతం



కుప్పం/శాంతిపురం, జనవరి 26 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు అపూర్వస్వాగతం లభించింది. గురువారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం నారా లోకేష్ కుప్పంకు సాయంత్రం చేరుకున్నారు. మార్గమధ్యంలో పలమనేరు, వి.కోట, శాంతిపురం లలో తెదేపా శ్రేణులు, కార్యకర్తలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నేతలు విశ్వనాథనాయుడు, జని, ఉదయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ

### ఒకరు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు



ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ మన్నన్

బంగారుపాళ్యం, జనవరి 26 ప్రభాతవార్త: చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి కెజి సత్రం వద్ద గురువారం సాయంత్రం రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పుత్తూరుకు చెందిన న్యాయవాది రాధాపతి(65) అతని భార్య ప్రేమావతి(60)లు బెంగళూరు నుండి పుత్తూరుకు వస్తుండగా చిత్తూరు నుండి బెంగళూరు వైపు వెళ్తున్న కారు డివైడర్‌ను దాటుకొని అటువైపు వస్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో రాధాపతి కారు డ్రైవర్ మన్నన్(50) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటు వైపు వెళ్తున్న కారు డ్రైవర్ గోకుల్(32), మరో కారులో ప్రయాణిస్తున్న రాధాపతి, ప్రేమావతిలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని సత్వరం చికిత్స నిమిత్తం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు సిఐ నరసింహారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 108 సిబ్బంది అమ్ములు, ప్రకాష్‌లు గాయపడిన వారికి ప్రథమ చికిత్సను అందించారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

శ్రీకాళహస్తి, జనవరి 26 ప్రభాతవార్త



మృతిచెందిన బాలాజీ

ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని మిట్టకండ్రిగ వద్ద చోటుచేసుకుంది. అర్బన్ ఎస్ఐ తిమ్మయ్య అందించిన సమాచారం మేరకు మిట్టకండ్రిగకు చెందిన బాలాజీ(32) శ్రీకాళహస్తికి వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా గూడూరు నుంచి తిరుపతికి వెళ్తున్న ఆర్టీసి బస్సు ఢీకొనడంతో తీవ్రగాయాలకు గురయ్యాడు. క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించే లోపు మృతిచెందినట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రామిరెడ్డిపల్లిలో జల్లికట్టు

### పోటెత్తిన జనసందోహం



చంద్రగిరి, జనవరి 26 ప్రభాతవార్త: పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పట్టీలు కొట్టారు. రామిరెడ్డిపల్లిలో గురువారం జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. తన ఎద్దు కొమ్ములకు ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని కట్టీ జనంలోకి వదలిపెట్టాడు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్తలను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే బరితెగించి యుద్ధం చేశారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, కొటాల పద్మజ దంపతులు జల్లికట్టు సంబరాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం, తమిళనాడు రాష్ట్రాల నుండి హాజరైన యువతకు ఉదయం అంబళి, మధ్యాహ్నం అన్నదానం చేశారు. పోటెత్తిన జనసందోహంతో పాటు గ్రామానికి చేరుకున్న బంధుమిత్రులతో పండుగవాతావరణం నెలకొని రామిరెడ్డిపల్లి కళకళలాడింది.



మాఘ శుద్ధపంచమి (వసంత పంచమి) సందర్భంగా సత్య ప్రమాణాల దేవుడు కాణిపాకం శ్రీవినాయకుని చెంత గురువారం భారీ ఎత్తున అక్షరాభ్యాసం కార్యక్రమాలు జరిగాయి

